తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం 02 ఎఫ్రిల్ 2025 | పేజీలు : 8
Follow :



## గుర్రంపోడులో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి
# శాంతి కళ్యాణ మహోత్సవం

**గుర్రంపోడు:ఏప్రిల్ 01(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం వేదాగమ పండితులు శ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధానులు, వట్టికోడు శ్రీనివాస శర్మ, మోపోజు కిరణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి శాంతి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ..దేవాలయ ప్రారంభోత్సవం నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణం నిర్వహించడం వల్ల స్వామివారి అనుగ్రహంతో ఈ ప్రాంతం పాడిపంటలతో సుభిక్షంగా ఉందని అన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మండలంలోని పరిసర ప్రాంత భక్తులు,మండల కేంద్రంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులు,అర్చకులు, భక్తులు,మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల కంచంలో సన్న బియ్యం..

- సన్న బియ్యం పేదలకు వరం లాంటిది..
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..
- సన్న బియ్యం పంపిణీ పథకాన్ని

ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, ఏప్రిల్ 1, (జనం సాక్షి):**
ధనికులు తినే సన్న బియ్యం కు సమానంగా పేదల కంచంలో కూడా కడుపునిండా తినేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదలకు వరంగా మారిందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో షాప్ నెంబర్ 15 లో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాదిమంది పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి ఇందిరాగాంధీ కలలను నిజం చేశారని అన్నారు. అంతేగాక పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానములు నిలిచిందన్నారు. పేద ప్రజలు ఆత్మగౌరంతో బతకడానికి ఇందిరమ్మ ఇళ్ల ను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ మిగతా 2లో



## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి : పల్లా దేవేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 1 ( జనంసాక్షి ) :**
భవనిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా ఏడవ మహాసభ జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయించడం కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం అని నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఏప్రిల్ 12వ తారీకు శనివారం నల్లగొండ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ మిర్యాలగూడలో జిల్లా 7వ మహాసభ జరుగుతుందని జిల్లాలోని భవన, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి ఇంద్రయ్య, అమరవాది నగేష్, పాల్వాయి యాదగిరి, బొడ్డుపల్లి బిక్షం, భూతరాజు సైదులు, ఎస్కే జావేద్, కొండమీద సైదులు, పొట్ట ప్రకాష్, చిలక రాజ్ శ్రీను, కొంగల వెంకటయ్య, బొడ్డుపల్లి శ్రీను, టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే
# పేదల ప్రభుత్వం

సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి
6లో



## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగో బండారు పండుగ వేడుకలు

**మర్రిగూడ, ఏప్రిల్ 1( జనంసాక్షి)**
శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగో బండారు పండుగ వేడుకలు, మర్రిగూడ మండలంలోని ఖుదభక్షపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి బండ తండలో గిరిజనుల ఆరాధ్య దైవం అయిన మరమ్మ యాడి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగో బండారు పండుగ ను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తండా వాసులు పాశం సురేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంబోతు.నాయక్, లక్ష్మణ్ .రామవత్. పాండు. కొర్ర శ్రీను,పందుల పాండు గౌడ్.కొర్ర శ్రీను. ఆంబోతు సుధాకర్. కొర్ర. రమేష్... జాటవత్. హనుమంత్.ఆంబోతు బొగ్గు పాండు... ఆంబోతు.లక్ష్మన్.పండుగ సందర్భంగా వర్త్య సంతోష్ పద్మ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,తండా గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్న నిఖిల్ రెడ్డి విగ్రహంను ఆవిష్కరించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెన్న రవితేజ రెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత భాధాకరమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.మంగళవారం కాసరబాద్ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో వెన్న నిఖిల్ రెడ్డి ప్రధమ వర్దంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని ప్రారంభించారు.నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్న నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నిఖిల్ రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీష్ రెడ్డి మాధవి, సోదరుడు రవితేజ రెడ్డి పాల్గొని నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్,ఆకుల లవకుశ,ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్,జీడి భిక్షం, నెమ్మది భిక్షం, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, వల్దాసు జాని, బత్తుల జాని, గాలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల కంచంలో సన్న బియ్యం

ప్రభుత్వానికి దక్కిందన్నారు.. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో ఉండడానికి ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టడమే కాకుండా, సన్న బియ్యం పథకం ద్వారా వసతి గృహాలు, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేదవాడి కంచంలోకి సన్నబియ్యం బువ్వ రావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది అన్నారు.రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తూ అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని అన్నారు. ఈసారి యాసంగి లో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రైతుల శ్రమ ఎక్కడికీ పోదని, ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామన్నారు .రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్న వడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని, రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్,మండల అధ్యక్షుడు దొంగరీ గోవర్ధన్, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, తప్పట్ల శంకర్, బొడ్డు వెంకట్, పసుల అశోక్, మిరియాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి


**రుద్రవెల్లి - జూలూరు మధ్యన మూసి పై**

**బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, గూడూరులో అండర్ పాస్ నిర్మించాలి**

**ఆర్మ్డ్ ప్రభుత్వ మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తిరిగి జిల్లాకు రప్పించాలి**

**27 డిమాండ్ ల తో వినతి పత్రం ఎమ్మెల్యేకు కుంభం కు అందజేశారు..**

**సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 1(జనం సాక్షి)** రుద్రవెల్లి – జూలూరు గ్రామాల మధ్యన మూసి పై అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.
మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. జాతీయ రహదారిపై, బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, గూడూరులో అండర్ పాస్ నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కు బీబీనగర్ మండలంలో పెండింగ్ లో ఉన్న సమస్యలు, తక్షణ సమస్యలు పరిష్కరించాలని 27 డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం నాయకత్వం సమర్పించారు. చంద్రారెడ్డి తో పాటు పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్ ఆధ్వర్యంలో అందజేశారు. చంద్రారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు రూ 2500 లు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని . బీబీనగర్ లో ఆస్తి పన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, విజిపి వెంచర్ లో గ్రామపంచాయతీ ఆస్తి నాలుగు ఎకరాల భూమిని విక్రయించిన వారిపై అందుకు సహకరించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ లెప్రసీ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మధ్యన ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా తరలించాలని అన్నారు. బీబీనగర్ చెరువులోకి డ్రైనేజీ వాటర్ ను వదలకుండా చర్యలు తీసుకోవా లన్నారు. బీబీనగర్ ను కరువు మండలంగా ప్రకటించి పంట నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు. రాయరావుపేట సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో ఆ గ్రామానికి చెందిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. జమీలాపేట బంధం వద్ద మంచినీటి బోరు చుట్టూత నిల్వ ఉన్న డ్రైనేజీ వాటర్ ను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. రాయరావుపేట సర్వే నెంబర్ 30, 31లో గతంలో గొర్ల కాపర్లకు ఇచ్చిన 24 ఎకరాల భూమిలో మట్టి తవ్వకాలను ఆపాలని, అర్ధరాత్రి దొంగ చాటుగా మట్టిని తరలించుకుపోతున్న మట్టి మాఫియా పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాఘవాపురం నుండి ఎర్రబెట్టె తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వెంకిర్యాల నుండి రాఘవాపురం వెళ్లే రోడ్డులో మూసి కాలువ పై ఉన్న కల్వర్టును మరమ్మతులు చేయాలని అన్నారు. జిల్లాకే తలమానికంగా ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ లో ఇన్ పేషెంట్ విభాగాన్ని ప్రారంభించి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ లో ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూసి కలుషిత నీటిని ప్రక్షాళన చేయాలని అందుకోసం బడ్జెట్ లో నిధులు కేటాయించి పంట పొలాలకు నీళ్లు వెళ్లే వద్ద ఎస్టిపి ప్లాంట్లు నిర్మాణం చేయాలని సూచించారు. జిల్లాలో సంగెం మూసి బ్రిడ్జి వద్ద నవంబర్ 8 న సీఎం రేవంత్ రెడ్డి జరిపిన సభలో మాట్లాడిన మాటలకు కట్టుబడి వెంటనే మూసీ ప్రక్షాళన చేయాలని అన్నారు. రెండు మండలాలను కలిపే మాదారం నుండి సిరివేణికుంటకు వెళ్లే మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అన్నారు. బీబీనగర్ మండలం నుండి ఘట్కేసర్ మండలానికి తరలించిన ఉమెన్స్ ఆర్మీ డిగ్రీ కళాశాలను తిరిగి మండలానికి రప్పించాలని అన్నారు. బీబీనగర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి ఆఫీసుకు స్వంత భవనం నిర్మించాలని అన్నారు. మూసీ నీళ్లకు ప్రత్యామ్నాయంగా శామీర్ పేట చెరువును రిజర్వాయర్ చేసి అందులో గోదావరి జలాలను నింపి అక్కడి నుండి బొమ్మలరామారం మండలం మీదుగా బీబీనగర్ మండలానికి సాగు, త్రాగు నీరు అందించాలని అన్నారు. బస్వాపురం రిజర్వాయర్ నుంచి వడపర్తి కత్వను నింపి అక్కడినుండి జైనపల్లి, బీబీనగర్ చెరువులను గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు. స్వంత భవనాలు లేని అంగన్వాడీ సెంటర్స్ కు అన్నింటికీ స్వంత భవనాలు నిర్మించాలని అన్నారు. పారిశ్రామిక కేంద్రమైన బీబీనగర్ లో ఈఎస్ఐ డిస్పెన్సరీ, లోకల్ ఆఫీసులకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టుటకు యాజమాన్యాలు కట్టుదిట్టమైన చర్యల కోసం ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మాణం చేసుకోవాలని అన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమం..

**కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు,**

**తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ**



**కోదాడ, జనంసాక్షి:** భారతదేశ చరిత్రలోనే పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం నిజంగా చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకట నారాయణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా... మంగళవారం కోదాడ పట్టణంలోని 31 వ వార్డులో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం పేదవాళ్లకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం%శ్రీ% హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం ప్రారంభించడం నిజంగా అభినందనీయమన్నారు. ఓ మంచి కార్యక్రమానికి హుజూర్నగర్ వేదిక కావడం శుభ సూచకమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదిగో ఇస్తున్నాం అదిగో తెస్తున్నామంటూ సన్న బియ్యం పంపిణీ చేయకుండా కాలం వెళ్ళదీసిందని కాంగ్రెస్ పార్టీ అలా కాకుండా వచ్చిన ఏడాదిన్నరలోపే బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాట నిలబడిందన్నారు. ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి పథకాన్ని తప్పని సరిగా ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తమ పని చేసుకుంటూ వెళు తుందన్నారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లుమదార్ ఆళ్ల భాగ్యరాజ్ కాలంగి రామారావు తిపిరిశెట్టి సుశీల రాజు నెమ్మది దేవమని ప్రకాష్ బాబు సుంకర నాగయ్య రేవూరి సత్యం, పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం

**సీఎం రేవంత్ రెడ్డి ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ లకు రుణపడి ఉంటాం**

**ఖానాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనగాల వీరయ్య...**


కోదాడ, జనం సాక్షి:

పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందని అనంతగిరి మండలం ఖానాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్యఅన్నారు మంగళవారం గ్రామంలోని రేషన్ డీలర్ సోమపంగు శ్రీనివాస్ డీలర్ షాపులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని అనంతగిరి మండలం ఆర్ ఐ వెంకటేష్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఉగాది రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ వాడ వాడలా ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గాదె రామారావు,మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్, మాజీ సర్పంచులు గాదె వెంకన్న, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గింజుపల్లి రఘు,యువ కాంగ్రెస్ నాయకులు మర్రి సంతోష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్, నాయకులు జెర్రిపోతుల నాగేశ్వరరావు, కట్ల కృష్ణయ్య,సోమాపంగు తిరపయ్య, గరిడేపల్లిఅజయ్, గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణలో పేద ప్రజలకు అందించే సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలోని 7, 25వ వార్డులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని తెలిపారు.మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ప్రజల కోసమే పని చేస్తారని అన్నారు.ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజా దర్బార్ కు వచ్చి తెలుపవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక రాజేందర్, డీలర్ రోషమ్మ, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోడి శివ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కోలా నాగరాజు, నేతి సురేష్, మామిడి ప్రకాష్, పసుపులేటి యాదగిరి, బండ రమేష్, రవి, శ్రీను, ఉప్పలయ్య, రాములు, మోరా శబరి, చెరుకు సాయి, మామిడి ప్రకాష్,మనోజ్, అశోక్, బబ్లు, మల్లేష్ యాదవ్, నూకల మనోజ్, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం

**సీఎం రేవంత్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం లకు రుణపడి ఉంటాం**

**సన్న బియ్యం పథకం ప్రారంభంతో పేదల సంబరాలు..**

**కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**

**కోదాడ,జనంసాక్షి:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం అనంతగిరి మండల వ్యాప్తంగా రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పథకాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు.పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉగాది,రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ వాతావరణంలో గ్రామ గ్రామానా ప్రారంభమైంద న్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

టేకులపల్లి, ఏప్రిల్ 1(జనంసాక్షి): టేకులపల్లి మండల కేంద్ర శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి 15 మంది పేకాట రాయుళ్లను పట్టుకొని వారి వద్ద నుంచి,60వేల నగదు, 14 సెల్ ఫోన్లు, 10 బైకులు,1 కార్ సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించిన ఘటన మంగళవారం జరిగింది. ఈ మేరకు టేకులపల్లి ఎస్సై సురేష్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో టేకులపల్లి మండలానికి చెందిన మూడు పవన్, మూడు గణేష్, మూడు వెంకన్న, గుగులోతు భాస్కర్, భూక్య ద్వలియా, గుగులోతు బద్రు, బానోతు సురేందర్, ఆంగోతు తులసి రామ్, చాపల వెంకన్న, జూలూరుపాడు మండలానికి చెందిన తేజావత్ నరసింహ, ఎస్కే మస్తాన్, గొడుగు వీరబాబు, జంగం రాము, భూక్య అజయ్, గుగులోతు గోపాల్, బాదావత్ శివ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం విజయవంతం చేయాలి నాయిని మాధవ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 1 జనంసాక్షి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర మౌళీశ్వర స్వామి దేవాలయంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో మండల పరిధిలోని ప్రజలందరూ పాల్గొని కళ్యాణ వేడుకలు విజయవంతం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ నాయిని మాధవరెడ్డి మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం సీతా రాముల కళ్యాణం, తలంబ్రాలు, అన్నదానం నిర్వహించబడుతుందని అన్నారు. భక్తులు సకాలంలో హాజరై కళ్యాణంను తిలకించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని అన్నారు. సాయంత్రం శ్రీ సీతారాముల ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా జరుగుతుందని అన్నారు. కళ్యాణం దగ్గర కూర్చునే దంపతులు రూ. 516లు ముందు రోజు చెల్లించి రసీదు తీసుకోగలరని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ముఖ్య సలహాదారు నీలా లక్ష్మ య్య, మాజీ కోశాధికారి మైలా బుచ్చిరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు బూడిద వెంకటయ్య, ఊట్కూరి వేమన్ రెడ్డి, దాచేపల్లి నరేందర్, కుంభం యాదగిరిగౌడ్, ఆకుతోట లక్ష్మీ నారాయణ, చెట్లపల్లి శ్రీనివాసులు, రావుల సత్యనారాయణ, నీలా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూరు సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కల్లూరు ఏప్రిల్ 1(జనం సాక్షి) కల్లూరు మండలం చెన్నూరు సొసైటీఆధ్వర్యంలో చెన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో అన్నదాతలు సాగుచేసిన వరి పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అధికారుల ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఏ గ్రేడ్ రకం క్వింటాకు రూ 2320 , బి గ్రేడ్ రకం దాన్యం క్వింటాకు 2300 రూపాయల మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధరకు అమ్ముకొని ఆర్థికంగా లాభం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తులరూప, సొసైటీ సీఈవో దేవరపల్లి మురళీకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు రావూరి వెంకటేశ్వరావు గింజుపల్లి అర్జున్రావు కోలా చిన్న వెంకటేశ్వరరావు రైతులు మాదల వెంకటేశ్వరరావు రామిరెడ్డి, పుల్లప్ప, నలజాల మంగపతి ,కొడవటి వెంకటేశ్వరరావు బండి శ్రీను సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ లో సన్న బియ్యం పంపిణీ



**బోనకల్, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ 1,2 లో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాసంగుల పాటి కోటేశ్వరరావు , గ్రామ కాంగ్రెస్ నాయకులు యార్లగడ్డ కృష్ణయ్య ,మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ , మాజీ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, రేషన్ షాప్ డీలర్లు మోర్ల అశోక్ కుమార్, భూక్యా వరలక్ష్మి ,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూమిని వేలం వెయ్యవద్దు

**ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు ధర్నా కార్యక్రమాలు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వెయ్య వద్దని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హెచ్చరించారు. ప్రభుత్వం తీరు పై నిరసన వ్యక్తం చేస్తూ, ఉద్యమిస్తున్న విద్యార్థులను, విద్యార్థి సంఘ నాయకులను, అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ధర్నా ,నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాలుయూనివర్సిటీ కి చెందిన నాలుగు వందల ఎకరాల భూమిని ,అమ్మేందుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకిస్తూ,విద్యార్థి సంఘం నాయకులు చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఈరోజు యూనివర్సిటీ ముందు నిర్వహించే ధర్నా కు జిల్లా నుంచి వెళ్లకుండా భువనగిరి పట్టణ పోలీసులు అరెస్టు చేయడాన్ని, తమ పార్టీ ప్రభుత్వ తీరు పట్ల ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీని వ్యతిరేకిస్తూ నిన్న రాత్రి ఆందోళనలకు దిగిన యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీ చార్జ్ చేసి విద్యార్థినీలను సైతం స్టేషన్ లో నిర్బంధించారని, సభ్య సమాజం తలదించుకునేలా కాంగ్రెస్ ప్రజా పాలన ఉన్నదని విమర్శించారు. ప్రజల మీద, ప్రజా సమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే హెచ్ సి యు లో ఉన్న భూములను అమ్ముకునే విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనవారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సన్నబియ్యం పంపిణీ పరిశీలించిన తహసిల్దార్ హరి కిశోర్ శర్మ



**ఆత్మకూరు ఎస్ (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నుండి రేషన్ షాపుల్లో రేషన్ కార్డు లబ్ధదారులకు అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీ నీ మంగళ వారం మండల తహసీల్దార్ హరి కిశోర్ శర్మ పరిశీలించారు. మండలం లోని ఏనుబాముల, నెమ్మికల్, కోటినాయక్ తండా, నశింపేట లలోనీ రేషన్ షాప్లలో సన్న బియ్యం పంపిణీ నీ తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ సన్న బియ్యం ను రేషన్ షాపు నుండి తీసుకొవాలని వారు ఈ సందర్భంగా కోరారు. వీరి వెంట అర్ ఐ ప్రదీప్ రెడ్డి, సిబ్బంది యాకుబ్ మీరా రేషన్ డీలర్ లు తదితరులు ఉన్నారు.

**రేషన్ బియ్యం పంపిణీ లో కాంగ్రెస్ ఉత్సాహం**
కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధదారులకు ఏప్రిల్ నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఇచ్చిన హామీ ప్రకారం మంగళ వారం నుండి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల లో రేషన్ షాపుల్లో డీలర్ లు బియ్యం పంపిణీ చేస్తుండగా మా ప్రభుత్వం నిరుపేదల కు సన్న బియ్యం ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రేషన్ కార్డు కు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఈ సందర్భంగా రేషన్ షాపుల్లో జరిగే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల లో కాంగ్రెస్ నాయకులు బాస్పంగు భాస్కర్ ,మూల యల్లయ్య, దంతూరి సోమన్న, బొడ్డు సైదులు, కాంపాటి సైదులు, గుండ్ల అనిల్,మూల లింగయ్య, ములకలపల్లి శ్రీను, మార్కెట్ డైరెక్టర్ గోపగాని పెద్ద వెంకన్న, భాస్పంగు లింగయ్య, వెంకన్న రవీందర్ నాయిని రామూర్తి, గూగులోతు పాండు, అయోధ్యరాములు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం

**రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని 48వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రజా అభిష్టానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, వల్లాస్ దేవేందర్, అరవింద రెడ్డి, నేరెళ్ల మధు గౌడ్, సాజిద్ ఖాన్, ఉపేందర్, ఈర్ల వాసు, ఎస్ కె మీరా, గోగుల సైదులు, భరత్ కోల వీరేందర్, సాయి,రవి, వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ.. పేదల ప్రభుత్వం.. ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం..

**గాయం ఝాన్సీ రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు..**

తుంగతుర్తి ఏప్రిల్ 1(జనం సాక్షి)
ప్రతి పేదవాడు ధనవంతుడు తో సమానంగా సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజీరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదగాని రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, డీలర్ అబ్బ గాని వెంకన్న , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# వాసవిమాత దేవాలయ అభివృద్ధికి ట్రస్ట్‌ను విస్తరించాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని వాసవిమాత దేవాలయ అభివృద్ధికి దేవాలయ ట్రస్టును మరిత విస్తరించాలని కోరుతూ సోమవారం రాత్రి సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులు ఆ దేవాలయ అధ్యక్షులు సింగిరికొండ సురేందర్,ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మిరియాల సుధాకర్,ఈగ దయాకర్ గుప్తా, రుద్రంగి రవిశశి మాట్లాడుతూ సూర్యాపేట ఆర్యవైశ్యుల జనాభా సుమారు 15 వేలకు పెరిగినందున, ఆర్యవైశ్యుల్లో 102 గోత్రీకులు ఉన్నందున , ఇప్పుడు ఉన్న శ్రీవాసవి మాత దేవాలయ ట్రస్టును 102 మందితో విస్తరించి మరింత అభివృద్ధికి, అందరికీ సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.ప్రస్తుతం సూర్యాపేటలో దేవాదాయశాఖ ఆధీనంలో లేని దేవాలయాల్లో 108 మంది ట్రస్ట్ సభ్యులతో నిర్వహణ జరుగుతున్నందున, వాసవి మాత ఆలయం లో కూడా 102 మందితో ట్రస్ట్ సభ్యులను ఏర్పాటు చేయాలని కోరారు.సూర్యాపేట కన్నా చిన్న పట్టణాల్లో కూడా అతి తక్కువ ఆర్యవైశ్య జనాభా ఉన్న ప్రాంతాల్లోని వివిధ దేవాలయాలకు కూడా వంద మందికి పైగా సభ్యులతో ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి వెంకటేశ్వర్లు, మిరియాల వెంకటేశ్వర్లు, పైడిమర్రి కేశవులు, కందిబండ చంద్రశేఖర్, బెలిదే అంజయ్య, మిట్టపల్లి రమేష్, గజ్జల మురళీ, గొడిశాల శంకర్, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వపు లక్ష్యం**

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసి చూపెట్టారని అన్నారు.గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రజలకు కలిగించే ప్రయోజనాలను వివరించారు.పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.ఈ పథకం చారిత్రాత్మకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**పెన్ పహాడ్, ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం అని ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సన్నబియ్యం పథకం హుజూర్నగర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ పథకంతో 2కోట్ల 81 లక్ష ల మంది లబ్ధిపొందనున్నారని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వలేదనీ గుర్తుచేశారు. ఇప్పటివరకు దొడ్డుబియ్యం డీలర్లు రీసైకిల్ చేసి అమ్ముతున్నారని ప్రభుత్వానికి భారమైన సన్నబియ్యం కొనుగోలు పేదల కోసం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేద మహిళలు మహిళలు బారులు తీరుతున్నారన్నారు. ఇప్పటివరకు అమలు చేసిన పథకాల్లో ఈ పథకం శ్రేష్టమైనదని, ఇందిరమ్మ రోటీ కపడా మకాం నినాదంతో పేదవారికి సంక్షేమ పథకాలు అందాలని ఆకాంక్షించారు. సన్న బియ్యం పంపిణీకి మమ్మల్ని ఆహ్వానించి నందుకు మహిళలకు ధన్యవాదాలుతెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ లాలు నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు,మార్కెట్ కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, గజ్జల సైదిరెడ్డి షేక్ ,జానీ మియా ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు నాంపల్లి సైదులు ,మట్టు య్య మహిళ కాంగ్రెస్ నాయకురాలు జయమ్మ ,అలివేలు డీలర్ రామ్ బ్రహ్మం అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల అప్పన్న హస్తం

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్




**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగర 42వ డివిజన్ నిజాంపేట్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అని అన్నారు. డివిజన్ లో రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల అప్పన్న హస్తంగా ఆకలి పస్తులు ఉండకుండా కనీవినీ ఎరగని సంచలనాత్మక నిర్ణయం తీసుకొని భారత దేశంలోనే గర్వించదగ్గ నిర్ణయం పేదవాడికి బియ్యం ఫ్రీగా ఇచ్చేందు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ షాప్ లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకాలపాటి శేషగిరి, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, సమాద్,గౌస్, మెహబూబ్, కుమ్మరి నరేష్, నాని, షౌకత్, రమేష్, రాజి,రమాదేవి, నసీమా, అమల,మౌనిక, భూమిక తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పథకం నిరుపేదలకు ఒక వరం

### 46 డివిజన్లో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం, ఏప్రిల్ 01(జనంసాక్షి)**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ పరిధిలోని రేషన్ దుకాణం షాప్ నెంబర్ 2,50, 3 ,1 నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సన్నబియ్యం పథకం నిరుపేదలకు ఒక వరమని, డివిజన్ లో అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందించనున్నట్లు రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి 6కేజీలు చొప్పున పంపిణీ చేస్తారని, నిరుపేద ప్రజల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పటికే ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఇల్లు,రైతు రుణమాఫీ, ఉచిత గ్యాస్, రైతు భరోసా, సన్నాబియ్యం అమలు చేసిందని అన్నారు. రానున్న కాలంలో ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు నాయకత్వంలో అన్ని రంగాల్లో ఖమ్మం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జ నాయకులు తొగరు భాస్కర్, దేవర వెంకన్న , సింగం అంజయ్య, బాల్దె నాగేశ్వరరావు, అచ్చిని వెంకటేశ్వర్లు, సెల్వం జ్ఞానేశ్వర్, మల్యాల రమేష్, మొరిశెట్టి నిర్మల, వేముల విజయ్ స్థానికులు పాల్గొన్నారు

# ఒకే దేశం.. ఒకే ఎన్నికపై విస్తృత ప్రచారం

### పల్లెపాక సాయిబాబా..

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి..



**తుంగతుర్తి ఏప్రిల్ 1(జనం సాక్షి)**
కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించిందని ఈ బిల్లు వల్ల దేశ ప్రజలకు కలిగే అభివృద్ధి ప్రయోజనాలను తీసుకెళ్ళేందుకు భాజపా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేరువేరుగా జరగడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు అనేక సమస్యలు ఎదురవుతాయని అన్నారు . ఎన్నికలు వేరువేరుగా నిర్వహించడం వల్ల ఆర్థికంగా దేశ ప్రగతికి కుంటుపడుతుందన్నారు. కార్యకర్తలు ఈ బిల్లు ప్రాముఖ్యతను పోలింగ్ బూతుల వారిగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంచర్ల నరసింహారెడ్డి. గుండ్ల సత్యనారాయణ. శక్రు నాయక్. గుండె గాని అంజయ్య. చేపూరి నాగరాజు. గుండె గాని మల్లయ్య. అబ్బ గాని ఎల్లయ్య. వడ్లకొండ వెంకన్న. చిర్ర దిలీప్. వడ్లకొండ భారత్. మాదర బోయిన మల్లయ్య తో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోండ్రియల గ్రామ ప్రజలకు ఉపాధ్యాయుడు ఉగాది పచ్చడి పంపిణీ



**కోదాడ,జనంసాక్షి:**
సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గోండియాల గ్రామంలో విశ్వా వసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుడు మెటికల నాగేశ్వరరావు గ్రామ ప్రజలకు ఉగాది పచ్చడి పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా ఉగాది పండుగను మన దేశమంతటా ఆరు రుచుల సమన్వయంతో చేసిన ఉగాది పచ్చడి లా అందరూ కలిసిమెలిసి ఉండాలని కొత్త సంవత్సరంలో అందరికీ ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యాలు సమకూరాలని కోరుకోవడం జరిగింది. ఉగాది పచ్చడి పంచిన ఉపాధ్యాయుడిని గ్రామంలోని పలువురు అభినందించారు.

## వరద బాధితుల సమస్యలపై పోరాటాలు: బీఎస్పీ



జనం సాక్షి చర్ల వరద బాధితుల సమస్యలపై బీఎస్పీ భవిష్యత్తు పోరాటం సాగిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్ పేర్కొన్నారు. చర్ల లో పార్టీ మండల అధ్యక్షుడు కొండ కౌశిక్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వరద బాధితుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆక్షేపించారు. బాధితుల కష్టాలను స్వయంగా చూసిన బారాసా వరద బాధితులను మోసగించిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే గోదావరి పరివాహక గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ చరణ్, గుర్రాల దుర్గ భవాని, ప్రవీణ్, మోహన్, వెంకటేశ్వర్లు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పెంచడం హర్షణీయం

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి



**కోదాడ,జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఇబ్బందుల దృష్ట్యా ఏప్రిల్ 14 వ తారీకు వరకు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు గడువు పెంచడం నిజంగా హర్షణీయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగులు రెవిన్యూ కార్యాలయాలు కుల ధృవీకరణ ఆదాయం పత్రాలను ఇంకా పొందలేదని,సర్వర్ ప్రాబ్లం తో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గ్రహించి దరఖాస్తు గడువు పెంచడంతో నిరుద్యోగులు ఊపిరి పీల్చుకున్నారన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారుల సైతం కుల ధృవీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నిరుద్యోగులకు అందజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## మృతురాలికి నివాళులర్పించిన.. దాయం ఝాన్సీ రాజి రెడ్డి

**తుంగతుర్తి, ఏప్రిల్ 1,(జనం సాక్షి):**
మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండకు చెందిన ప్రముఖ న్యాయవాది గుగులోతు రాజారాం తల్లి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఝాన్సీ రెడ్డితో పాటు ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగంటి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఐతరాజు అంజయ్య, భాష బోయిన వెంకన్న తదితరులు నివాళులర్పించారు.

# నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన అధికారులు

**మంత్రి పొంగులేటి ఫోటోకి పాలాభిషేకం**

**సన్న బియ్యం సౌకర్యాన్ని నిరుపేదలందరూ వినియోగించుకోవాలి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**కూసుమంచి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :**
గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలలో అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకటైన నిరుపేదలకి సన్న బియ్యం కార్యక్రమం పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తామని ఆనాడు ప్రకటించి గడిచిన నెల 30వ తేదీన ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించగా ఆ కార్యక్రమాన్ని అందిపుచ్చుకున్న అధికారులు మండలంలో రేషన్ షాపుల యందు నిరుపేదలకు మంగళవారం రోజున లాంఛనంగా సన్న బియ్యం సరఫరా ప్రారంభించారు. లోక్యాతాండాలో మండల తహసిల్దార్ కరుణశ్రీ నిరుపేదలకు రేషన్ సన్న బియ్యం అందించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోకి సి డి సి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ బాధ్యులు భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నిరుపేదలకు అందుతున్న సన్నబియ్యాన్ని పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో జరిగిన సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని మండల తాసిల్దార్ కరుణశ్రీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతి తో కలిసి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఈ సరఫరాలో ఎలాంటి అవకతవకలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ పేద ప్రజలకు సన్న బియ్యం అందే విధంగా చూస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ సభ్యులు కొమురవెల్లి ఆలింగా గోవిందరెడ్డి, మారోజు భీష్మాచారి, గొల్లపూడి వీరన్న, కంచర్ల పవన్ కుమార్ రెడ్డి, భయ్యా వినయ్ కుమార్, కందిబండ జయప్రకాష్, గడ్డం గంగయ్య, దేశ బోయిన నాగేశ్వరరావు, కిన్నెర సైదులు, కంచర్ల లక్ష్మారెడ్డి, సింగం రామకృష్ణ, డోలు సంతోష్, షేక్ మల్సూర్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# నిరుపేద విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**కల్లూరు ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
కల్లూరు పట్టణంలోని సాగర్ కెనాల్ సమీపాన డబుల్ బెడ్ రూమ్ ల సముదాయంలో నివాసం ఉంటున్న నిరుపేద విద్యార్థి చింతకాయల నరసింహారావు ఉన్నత చదువుల నిమిత్తం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 65 వేల రూపాయల చెక్కు ను స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు మండల నిర్వాకులు వరకా రామారావు మంగళవారం అందజేశారు. చింతకాయల నరసింహారావు బిఎస్సి నర్సింగ్ తృతీయ సంవత్సరం వరంగల్ లోని మేధా ఇన్స్టిట్యూట్ అఫ్ నర్సింగ్ అండ్ డైగ్నస్టిక్ సైన్స్ కళాశాలలోచదువుతున్నాడు. తండ్రి చింతకాయల నారాయణ 2023లో ప్రమాదంలో మరణించారు..తల్లి సీతమ్మ రోజువారీ కూలి పనులుకు వెళుతూ జీవనం గడుపుతున్నారు. తండ్రి మరణంతోఆర్థిక పరిస్థితులు బాగలేక ఇయర్ పీజులు కట్టలేని పరిస్థితిలో ఇటీవల స్థానిక స్ఫూర్తీ పౌండేషన్ ప్రతినిధి వరక రామారావు ను సంప్రదించారు. దీంతో విద్యార్థి పరిస్థితి ని పరిశీలించి స్ఫూర్తీ పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ తో మాట్లాడి విద్యార్థి ఇయర్ ఫీజు 65,500వేలు రూపాయి ల చెక్కు, కుటుంబ సభ్యుల సమక్షంలో తల్లి సీతమ్మ కు అందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్టీ పౌండేషన్ వాలంటీర్స్ ఉబ్బన. బాబురావు,జల్ది.రామకృష్ణ, సిరసాని.రాంమోహన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే
# పేదల ప్రభుత్వం

**సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, రూరల్ మండలం తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్,బోడ వెంకన్న, భూక్యా సురేష్ నాయక్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## స్నేహితుని కుటుంబానికి
# ఆర్థిక సహాయం

**ఆర్థిక సహాయం అందజేస్తున్న 2003 -2004 టెన్త్ బ్యాచ్**

పెన్ పహాడ్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) : మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన2003 -2004 టెన్త్ క్లాస్ బ్యాచ్ తోటి స్నేహితుడు దేశ గాని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి 2023 24 టెన్త్ క్లాస్ తోటి స్నేహితులు ఆయన భార్య దేశ గాని మహేశ్వరికి క్వింటా బియ్యం , పన్నెం డు వేల రూపాయలు, ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చూపారు. అంతకు ముందు కూడా తోటి విద్యార్థి అయినటువంటి చింత రేణుకకి విజయవాడ వరదలలో చిక్కుకున్న ప్పుడు వారి కుటుంబానికి కూడా 50 కేజీల బియ్యం, 35 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబానికి అండ గా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు కిన్నెర బాలకృష్ణ మహమ్మద్ జాన్, సముద్రాల కిషోర్ ,పేరూరి పురుషోత్తం, రంగినేని శ్రావణ్, శ్రీలక్ష్మి ,చంద్రకళ ,సంధ్య ,చిరు సైదులు, ఒగ్గు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు రోజులు ఎర్రజెండా వే

**సిపిఐ నేతలు మొహమ్మద్ మౌలానా, దండి సురేష్..**

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి):**
ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న కార్పొరేట్ విధానాలపై నిస్వార్థంగా ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాలని రాజకీయ విశ్లేషకులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దుల పల్లి లో గ్రామ శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మద్దులపల్లి గ్రామంలో, మహాసభ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాలను మొహమ్మద్ మౌలానా, దండి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం శాఖా కార్యదర్శి రెంటాల శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... 100 సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నప్పటికీ ఏనాడు అధికారం పదవుల కోసం వెంపర్లాడలేదన్నా రు. కేవలం పేద ప్రజల పక్షాన ఎర్రజెండా చేతబట్టి నాటి నుంచి నేటి వరకు పోరాడుతూ అజరా




మరంగా నిలిచిందన్నారు. కార్మిక, కర్షకతో పాటు పలు చట్టాలు సిపిఐ పోరాట ఫలితంగానే వచ్చా యన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా కేవలం బడా బాబుల కే అందుబాటులో ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరణ నుంచి జాతీయం చేయడంలో కమ్యూనిస్టుల పోరాటమే ఉందన్నారు. కమ్యూని స్టులకు ఎంపీ ,ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధి ,అధికారం అనే పదవులు అవసరం లేదని ఎర్రజెండా చేతబట్టి ప్రజల సమస్యలపై చేసే పోరాటమే అతి పెద్ద పదవి అన్నారు. ఈ సందర్భంగా మహాసభను నిర్వహించిన మద్దులపల్లి శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా సిపిఐ శాఖ కమిటీ తో పాటు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ మహిళా సమాఖ్య కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ ,మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, తేలపూడి రాము, షేక్ జానీ మియా,బానోతు గడ్డ, పాల్తియా శ్రీను, వెంపటి రాము, తదితరులు పాల్గొన్నారు.